ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
02-02-2025
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 140 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి

## కేంద్ర బడ్జెట్ ను స్వాగతించిన సీఎం చంద్రబాబు

- ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్ అంటూ కితాబు
- కేంద్ర బడ్జెట్ ను సీఎం చంద్రబాబు స్వాగతించారు. రాబోయే ఐదేళ్లలో ఆర్థిక వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. బడ్జెట్ లో మధ్యతరగతి ప్రజలు, మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు.



కేంద్ర బడ్జెట్ 2025 పై సీఎం చంద్రబాబు స్పందించారు. బడ్జెట్ ను స్వాగతిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తుందన్నారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు. "కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రజానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ కోసం దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఇది మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుంది. అదే సమయంలో రాబోయే ఐదు

...మిగతాది 2 లో

## దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా
- ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.

...మిగతాది 2 లో

## వ్యవసాయమే ప్రధానం

2 లో



# వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ 2025 శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరసగా ఎనిమిదో సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ లో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎలాంటి ప్రకటన వస్తుందని,ఎదురు చూస్తూ ఉండగా బడ్జెట్ ను నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు.

జయభేరి, న్యూఢిల్లీ :

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ 2025 శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం. పరిశ్రమలకు ప్రోత్సాహం కోసం నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్. 30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు. వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు. సంస్కరణలకు ప్రోత్సాహంగా రాష్ట్రాలకు 5 ఏళ్ల వ్యవధితో వడ్డీ లేని రుణాలు. జల్ జీవన్ మిషన్ కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించాం. ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించేందుకు మరిన్ని నిధులు. రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు. పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు. 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0. దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు. పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు. కంది, మినుములు, మసూర్‌లను కొనుగోలు చేయనున్న కేంద్రం. పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు. ఇది 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం. ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించిన కేంద్ర మంత్రి. దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి ప్రోత్సాహం. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన. ఇది 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి. ఎంఎస్‌ఎం ఈలకిచ్చే రుణాలు 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంపు.

...మిగతాది 2 లో

## కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ అసంతృప్తి!

- రాష్ట్రం పెట్టిన ప్రతిపాదనలు, బడ్జెట్ కేటాయింపులపై ఆర్థికశాఖ అధికారులతో సమీక్ష
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు
- బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లేఖ రాసే యోచన
- రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ



జయభేరి, హైదరాబాద్:

కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర మంత్రులను కలిసి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. శనివారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా రాష్ట్రం నుంచి కేంద్రానికి చేసిన ప్రతిపాదనలు, బడ్జెట్‌లో కేంద్రం చేసిన కేటాయింపులపై ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవని, కేంద్ర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, సీఎస్ఎస్ పథకాల ద్వారా నిధులు, అన్ని రాష్ట్రాలతోపాటు మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా వచ్చే నిధులు మాత్రమే కేంద్ర బడ్జెట్ ద్వారా

...మిగతాది 2 లో



## ఆప్ కు ఊహించని షాక్

జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు.

...మిగతాది 2 లో

## పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్




జయభేరి, హైదరాబాద్,ఫిబ్రవరి 1:

తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో

...మిగతాది 2 లో

## కేరళ లిక్కర్ స్కాంలో కవిత పేరు



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:

మొన్నటిదాకా దేశ రాజకీయాలలో ఢిల్లీ లిక్కర్ స్కాం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చాలా రోజులపాటు జైలు శిక్ష అనుభవించారు. ఇటీవల కాలంలోనే ఆమె జైలు నుంచి బెయిల్ మీద విడుదలయ్యారు జైలు నుంచి విడుదలైన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ వ్యవహారాలను వేగవంతం చేశారు. బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్నారు.. తెలంగాణ జాగృతి నేతలతో వరుసగా

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలమ్మ

స్టార్టప్‌లకు 10 కోట్ల నుంచి 20 కోట్లకు పెంపు. బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం. అధికోత్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్. 2024 జులై నుంచి వందకుపైగా అధికోత్పత్తి వంగడాలు విడుదల, పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్, పత్తి రైతులకు మేలు చేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్. రాష్ట్రాలకు 1.5 లక్షల కోట్లు కోట్ల రుణాలు. 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు.

సంస్కరణల అమలు చేస్తే ప్రోత్సాహకాలు

గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు. ఈశ్రమ్ పోర్టల్ కింద నమోదు. కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పన. ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం, ఎంఎస్ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో 1.5 లక్షల కోట్లు. 27 రంగాల్లో స్టార్టప్‌లకు రుణాల కోసం ప్రత్యేక కార్యాచరణ. నమోదు చేసుకున్న సూక్ష్మ సంస్థలకు 5 లక్షలతో క్రెడిట్ కార్డు. సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు. ఎంఎస్ఎంఈలకు 10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు. బిఎన్ ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తాం..

లిటిగేషన్లను తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం

మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత పన్ను విధానం. సీనియర్ సిటిజన్లకు టీడీఎస్, మినహాయింపు 50వేల నుంచి 1లక్షకు పెంపు. అప్‌డేటెడ్ ఇన్‌కమ్ ట్యాక్స్ నమోదుకు నాలుగేళ్లు పొడిగింపు. ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్ డి ఐ లకు అనుమతులు.

## సీఎం రేవంత్ అసంతృప్తి!

రాష్ట్రానికి వస్తాయని ఆయన వివరించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసే అంశాన్ని పరిశీలించాలని సీఎం కోరినట్టు సమాచారం. రాష్ట్రానికి ఏ ఒక్క పథకానికి నిధులు ప్రత్యేకంగా లేని అంశంపై పార్లమెంట్ సభ్యులు లోక్‌సభలో గట్టిగా నిలదీసే అంశాన్ని కూడా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు సమకూరేలా చర్యలు తీసుకోకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి తన అసంతృప్తి వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. సమావేశాలు ముగిసేలోగా రాష్ట్రానికి న్యాయం జరిగేలా లోక్‌సభలో ఎంపీలు పోరాటం సాగించాలన్న అభిప్రాయాన్ని సీఎం వ్యక్తం చేశారంటున్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రానికి లేఖ రాసే అంశాన్ని కూడా పరిశీలించినట్టు తెలిసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలు, ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఖర్చుల వివరాలను కూడా సీఎం, మంత్రులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను వాస్తవానికి అనుగుణంగా తయారు చేయాలని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తయారు చేయాలని సీఎం ఆర్థికశాఖ అధికారులను ఆదేశించారు.

## పంచాయితీ ఎన్నికలపై ఫోకస్

11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది.మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు.

## ఆప్ కు ఊహించని షాక్



ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బిఎస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు.రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు: భావనా గౌర్ - పాలం నరేష్ యాదవ్ - మెహ్రౌలీ రాజేష్ రిషి - జనక్‌పురి మదన్ లాల్ - కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా - త్రిలోక్‌పురి B S జూన్ - బిజ్వాసన్ పవన్ శర్మ - ఆదర్శ్ నగర్కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. “మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు.” అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు.మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, “నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది” అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు.జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, “అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను.” అంటూ రాసుకొచ్చారు.నరేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో “నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు” అని రాశారు.” మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు.” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# వ్యవ`సాయ`మే ప్రధానం

**బడ్జెట్ గరీబ్ (పేదలు), యువత, అన్నదాత (రైతు), నారీ (మహిళలు)పై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ తన వరుసగా ఎనిమిదో బడ్జెట్‌ను ప్రారంభిస్తూ తెలిపారు. ఈ బడ్జెట్ వృద్ధిని వేగవంతం చేయడానికి, సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఉత్తేజపరచడం, గృహ మనోభావాలను పెంపొందించడం, భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని బలోపేతం చేయడం దీని లక్ష్యం అని ఆమె అన్నారు.**





భౌగోళిక రాజకీయ ఎదురుగాలులు ప్రపంచ వృద్ధిని నెమ్మదిస్తాయని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతదేశ అభివృద్ధి ట్రాక్ రికార్డ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని తెలిపారు.తెలుగు కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు అన్న దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న నినాదం ప్రస్తావిస్తూ సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈల పెట్టుబడులు, ఎగుమతులు భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించే ఇంజిన్లు అని ఆమె అన్నారు. వ్యవసాయ రంగంలో, ప్రభుత్వం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను చేపడుతుందని ఆమె చెప్పారు. ఈ పథకం ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణను స్వీకరించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. ఇది నీటిపారుదలని బలోపేతం చేయడానికి మరియు రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను మెరుగుపరచడానికి కూడా దోహదపడుతుందని ఆమె అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఇప్పటి వరకు ఇచ్చే 3 లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్టు కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. భారతదేశ సాంప్రదాయ పత్తి పరిశ్రమను ప్రోత్సహించడంపై మోదీ సర్కార్ ఫోకస్ చేసింది. పత్తి ఉత్పత్తికి 5 సంవత్సరాలలో చేయూత అందించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.జిల్లాలను అభివృద్ధి చేసి వలసలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా 100 జిలాల్లోల ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పెట్టబోతున్నట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు. దీని ద్వారా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించనుంది. ప్రజలకు తక్కువ ధరకే ఎరువులు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్రం మూడు యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈసారి చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలతో పాటు స్టార్టప్‌లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వారి కోసం కేంద్రంలో ప్రత్యేక ఫండ్ పెట్టనుంది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు గరిష్టంగా 20 కోట్ల రుణాలు ఇవ్వనుంది. వారికి సైతం కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని చూస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ బడ్జెట్ ప్రసంగంలో ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అదనంగా 6,500 సీట్లు క్రియేట్ చేయబోతున్నట్టు ప్రకటించారు. IIT పాట్నాను విస్తరిస్తున్నట్లు తెలిపారు. "గత 10 సంవత్సరాల్లో 23 IITలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 65,000 నుంచి 1.35 లక్షలకు 100 శాతం పెరిగింది. 2014 తర్వాత ప్రారంభించిన 5 IITల్లో 6,500 మంది విద్యార్థులకు విద్యను సులభతరం చేయడానికి అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాం. " అని సీతారామన్ చెప్పారు. IIT, పాట్నాలో హాస్టల్, ఇతర మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని కూడా విస్తరిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తామని సీతారామన్ చెప్పారు. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాషా పుస్తకాల డిజిటల్ రూపాన్ని అందించడానికి ప్రభుత్వం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని ప్రారంభిస్తుందని ఆమె తెలిపారు500 కోట్ల వ్యయంతో విద్య కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. 2023లో వ్యవసాయం, ఆరోగ్యం, స్థిరమైన నగరాల కోసం కృత్రిమ మేధస్సులో మూడు అత్యుత్తమ కేంద్రాలను ఆమె ప్రకటించారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో 75,000 సీట్లు పెంచే లక్ష్యంతో అదనంగా 10,000 సీట్లు యాడ్ చేయనుంది. "మా ప్రభుత్వం పదేళ్లలో దాదాపు 1.1 లక్షల యుజి, పిజి వైద్య విద్య సీట్లు పెంచారు. ఇది 130 శాతం పెరుగుదల" అని ఆమె చెప్పారు.కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదని సీతారామన్ ప్రకటించారు. "అన్ని పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చేలా బోర్డు అంతటా స్లాబ్‌లు, రేట్లు మారనున్నాయి." అని ఆర్థిక మంత్రి చెప్పారుకొత్త ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనాన్ని ప్రకటించారు. రూ. 12 లక్షల వరకు (నెలకు సుమారు రూ. 1 లక్ష) ఆదాయం ఉన్న వ్యక్తులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు, రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కారణంగా ఈ పరిమితిని రూ. 12.75 లక్షలకు పెంచారు. "మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది." అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100% తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది.పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, GST, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది.

## దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా ‘ధన ధాన్య క్రుషి యోజన పథకం’ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా... మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025, 26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదని అన్నారు.

## కేరళ లిక్కర్ స్కాంలో కవిత పేరు

సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై విమర్శలు చేస్తున్నారు. ఇవి ఇలా ఉండగానే కవిత పై కేరళ విపక్ష నేత సతీషన్ సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆయన మలపురం జిల్లాలోని ఎడవన్న ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలను వెల్లడించారు. “2003లో ఈ కుంభకోణం జరిగింది. అప్పట్లో పాలక్కాడ్ జిల్లాలోని ఎలపల్లి పంచాయతీలో ఓయాసిస్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు మీద భూములు కొన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీకి అనుకూలంగా మద్యం విధానంలో సవరణలు చేశారు. అంతేకాదు మద్యం తయారు చేయడానికి ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ దూకుడుగా వ్యవహరించారు. ఎక్సైజ్ మంత్రి రాజేష్ ను సంప్రదించకుండానే శాఖ పక్షంగా అనుమతులు ఇచ్చారు. ఈ తతంగాన్ని మొత్తం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముందుండి నడిపించారు. ఆమె అప్పట్లో కేరళ వచ్చారు. ప్రభుత్వ పెద్దలను కలిసి.. చర్చలు జరిపారు.. నేను చేస్తున్న ఆరోపణలకు క్యాబినెట్ నోట్ ఆధారం. నేను మీడియాకు క్యాబినెట్ నోట్ విడుదల చేస్తే.. అది నకిలీదని మంత్రి ఖండించలేదు. ఓయాసిస్ కోసం మద్యం విధానాన్ని పూర్తిగా సవరించారు. దుకాణాల కేటాయింపులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు. ఒయాసిస్ కంపెనీకి అనుమతులు వచ్చిన విషయం పాలక్కాడ్ జిల్లాలోని డిస్టిల్లరీలకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో మద్య విధానం అమల్లోకి రావడంతోనే ఒయాసిస్ కంపెనీ కి యూనిట్ నిర్వహణకు అనుమతులు వచ్చేశాయి. అయితే ఈ వ్యవహారంలో కవిత పాత్ర గురించి మరింత లోతుగా పరిశోధించాల్సి ఉంది. ఆమె కేరళలో ఎక్కడ ఉన్నారు? ఎక్కడ బస చేశారు? ఏం మార్గంలో ఆమె వచ్చారు? ఆమె కలిసిన ప్రభుత్వ పెద్దలు ఎవరు? ఈ వ్యవహారంలో ఆమెకు అండగా ఉన్నవారు ఎవరు?” అనే విషయాలపై మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని సతీషన్ ఆరోపించారుఒయాసిస్ కంపెనీ పంజాబ్, మధ్యప్రదేశ్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. పంజాబ్ రాష్ట్రంలో భూగర్భ జలాలను తీవ్రంగా కలుషితం చేస్తోందనే ఆరోపణలు ఓయాసిస్ కంపెనీపై ఉన్నాయి. ఈ కంపెనీ పై సతీషన్ అనేక రకాలుగా ఆరోపణలు చేసినప్పటికీ ఇంతవరకు ఒయాసిస్ యాజమాన్యం స్పందించలేదు..” నేను పార్లమెంటు సభ్యుడిగా కొనసాగినప్పుడు పాలక్కాడ్ ప్రాంతంలో నీటి కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల అనేక ప్రాజెక్టులను తిరస్కరించాల్సి వచ్చింది. ఒయాసిస్ కంపెనీ 8 కోట్ల లీటర్ల నీటిని వినియోగిస్తుంది.. అలాంటి కంపెనీకి ఎలా అనుమతులు ఇచ్చారని” సతీషన్ ఆరోపించారు. మరోవైపు ఈ ఆరోపణలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇవి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలకు ఉదాహరణ అని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగానే ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ను స్వాగతించిన..

సంవత్సరాలలో వృద్ధికి ఆరు కీలక రంగాలను గుర్తించింది. బడ్జెట్ జాతీయ శ్రేయస్సు వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఇది సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుంది, మన దేశానికి సంపన్న భవిష్యత్తును వాగ్దానం చేస్తుంది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతికి పన్ను ఉపశమనం అందిస్తుంది. నేను ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాను" సీఎం చంద్రబాబు. బడ్జెట్ లో బీహార్ కు ఫుల్, ఏపీకి నిల్ అంటూ వైసీపీ విమర్శలు చేసింది. బడ్జెట్‌లో ఏపీ ఊసేఎత్తలేదని, బీహార్‌కి మాత్రం ప్యాకేజీలు ప్రకటించిందని తెలిపింది. ఏపీకి కేటాయింపులు లేకపోయినా కేంద్రంపై టీడీపీ, జనసేన నేతలు కనీసం నోరెత్తడంలేదని ఆరోపించింది. ఎన్డీయేలో భాగస్వామిగా ఉండి ఏపీకి ఏం సాధించారని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను ప్రశ్నించింది. కేంద్ర బడ్జెట్ 2025, 26లో ఏపీ కేటాయింపుపై స్పష్టత వచ్చింది. పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు బడ్జెట్ లో నిధులు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా మరో రూ.12,157 కోట్ల కేటాయింపులు చేసింది. దీంతో పాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు బడ్జెట్‌లో కేటాయించారు. పోలవరానికి కేంద్రం కేటాయించిన రూ.12,157 కోట్లను బడ్జెట్ లో ప్రస్తావించింది. దీంతో పాటు రూ.30,436 కోట్లకు ఆమోదం తెలుపుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. ఏపీలోని విమానాశ్రయాలు, పోర్టులు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీలోనూ కేటాయింపులు చేసినట్లు స్పష్టం చేసింది. వీటిపై అధికారికంగా లెక్కలు వెల్లడి కావాల్సి ఉంది.

# బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం అదృష్టం

■ కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపన రూపాయలు 3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు.

అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు.


అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.








# భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు

■ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కవిత, మల్లారెడ్డి, శంభిపూర్ రాజు

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రస్తుత మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసురాది భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు నివాసాలకు వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు భాస్కర్ యాదవ్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భాగ్యరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గోపని వెంకటేష్, మాజీ సర్పంచ్ లు బాబు యాదవ్, మహేందర్, కరుణాకర్, గణేష్, మాజీ కౌన్సిలర్ గణేష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు హారత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్, నాయకులు నడికొప్పు నాగరాజు, యూనిస్ పాష,జీవన్,మల్లేష్, లింగం, రమేష్, వెంకటేష్, శేఖర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్,కృష్ణ, శ్రీను,యాదవ్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,డప్పు కృష్ణ, మహేష్ ముదిరాజ్, దీపక్, బీఆర్ఎస్ యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# డూప్లికేట్ అడ్వకేట్

**జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా:**

సిరిసిల్ల పట్టణంలో అడ్వకేట్ అంటూ అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు రిమాండ్. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ K కృష్ణ మాట్లాడుతూ.. నిందితుడు ఏనుగు ఫణిందర్ ఆదాయానికి మించి జల్సాలు చేయుచూ, ఆన్లైన్ గేములలో డబ్బులు పెట్టి ఆడుతూ డబ్బులు విచ్చలవిడిగా ఖర్చులు చేస్తు తన సంపాదన ఖర్చులకు సరిపోనందున ఎలాగయినా ఎలాంటి శ్రమ లేకుండా పెద్ద మోతములో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో తను అడ్వకేట్ వద్ద పని చేసినప్పుడు కోర్టుకు భూమి మరియు ఇతర సివిల్ తగాదాల గురించి, లోన్ సమస్యల గురించి మరియు బార్య భర్తల గొడవల గురించి న్యాయ సహాయం కొరకు చాల మంది వచ్చే వారని వారు కోర్టు నుండి న్యాయ సహాయం పొందుటకు అడ్వకేట్ లకు చాలా డబ్బులు ఖర్చు చేస్తుండే వారని. అది గమనించిన ఫణిందర్ వారితో తనే అడ్వొకేట్ ను అని నమ్మించి, కోర్టు లలో కేసులు ఫైల్ చేయుటకు అడ్వకేట్ల కొరకు వచ్చే బాధితులతో పరిచయాలు చేసుకుంటూ తనే అడ్వకేట్ అని నమ్మించి, తనకు హైదరాబాదు హై కోర్టు నందు చాలా మంది లాయర్లు, అధికారులు తెలుసని వారికి చెప్పి, కేసులను కోర్టులలో ఫైల్ చేసి సమస్యలను తీర్చుతానని నమ్మించి వారి వద్ద నుండి అధిక మొత్తములో డబ్బులు సంపాదించ వచ్చునని అప్పటి నుండి చాల మంది ప్రజలకు తను అడ్వకేట్ అని చెప్పుకుంటూ, పరిచయాలు పెంచుకుంటూ బడ్స్ & ఫ్లవర్స్ ప్రైవేట్ స్కూల్ యజమాని అయిన కొంటికర్ల వారణాసి కాలిమాత అనునామే గుంటూరులో ఉన్న భూమి పరిష్కారం గురించి మాట్లాడుతూ నమ్మించి మోసం చేసి ఆమె వద్ద నుండి 25 లక్షల రూపాయలు తీసుకొన్నాడు, ఎలాంటి మోసాలు చేసినా పోలీస్ వారు తనను ఏమీ చేయలేరని, సంజీవయ్య నగర్ కు చెందిన దరిపల్లి సురేష్ మరియు అతడి అన్న రమేష్ లు తను అడ్వకేట్ అని నమ్మి తన వద్దకు వెళ్లి వారి పైన చెక్ బౌన్స్ కేసులు కోర్టులలో పెండింగ్లో ఉన్నాయని చెప్పితే వారిని నమ్మించి పలు దపాలుగా మొత్తం 91,52,050/రూపాయలు తీసుకున్నాడు, పెద్దూర్ లోని డబల్ బెడ్ రూమ్స్ కి చెందిన విజయ లక్ష్మి అనునామేను నమ్మించి మోసం చేసి చంపుతానని బెదిరించి 1,90,000/రూపాయలు తీసుకొన్నాడు. అదేవిదంగా చంద్రంపేటకు చెందిన యెల్ల లలిత యొక్క భూమి విషయం పరిస్కరిస్తానని చెప్పి కేసు వేసి ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పిస్తానని చెప్పి నమ్మించి ఆమె వద్ద నుండి మొత్తంగా 11,60,000/రూపాయలు బలవంతంగా వసూలు చేసినాడు. పై బాదితుల పిర్యదులపై కేసులు నమోదు చేసి నిందుతున్ని అరెస్ట్ చేసి రిమండుకి పంపనైనది.

**నిందుతుని వివరాలు :** ఏనుగు ఫణిందర్, తండ్రి: గోవర్ధన్(33) **సంవత్సరాలు, వృతి:** బిజినెస్, ప్రస్తుతం ఆటోనగర్, సిరిసిల్ల.

**స్వాదీనం చేసుకున్న వస్తువులు:** 1. మొబైల్ ఫోన్, 2. అగ్రిమెంట్ కాగితం. నిందితుడైన ఏనుగు ఫణిందర్ చేతిలో మోసపోయిన వారు ఇంకా ఎవరైనా వుంటే సిరిసిల్ల పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు చేయగలరు. ఎవరు చట్ట వ్యతిరేఖమైన పనులు చేసిన వారిపై చట్ట రిత్య కఠిన చర్య తిసుకోనబాడునని హెచ్చరించినారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -XI విజయవంతం

**జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా:**




జిల్లాలో 31 మంది పిల్లలను రెస్క్యూ చేసి సి డబ్ల్యూసి ముందు హాజరుపరచగా వారు తల్లి దండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్XI విజయవంతం కోసం ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటుఅధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 31 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు, డయల్ 100 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.




# తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట కుంభాభిషేకం పూజ

**జయభేరి, కాప్రా :**

మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం పరవాడలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి జ్ఞానమంది లో వాసవి మాతకు కుంకుమ పూజలు, అభిషేకములు నిర్వహించారు. భక్తులకు ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి కోటేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ జె నాగేశ్వరరావు, కే శివ, బి బంగారం, బి విశ్వేశ్వర రావు, కె రవికాంత్, ఎం నానాజీ, పీ లక్ష్మి, తులసి, జే లక్ష్మి, ప్రసన్న, కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టన్ యాజమాన్యం అక్రమ అరెస్టులు ఆపాలి

■ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ :**

అచ్యుతపురం ఎస్ఈజడ్ లో ఉన్న అధిష్టాన్ పరిశ్రమలో గల బ్రాండిక్స్ 1,3 కార్మికులు శనివారం వేతనాలు పెంచాలని పరిశ్రమ లోపల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు. వీరికి మద్దతుగావెళ్లిన సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె. సోమ నాయుడు చింతకాయల శివాజీ, చలపతిలను అక్రమంగా అరెస్టు చేసి తరలించడానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ శనివారం తీవ్రంగా ఖండించారు. కార్మికుల వేతనాలు పెంచాలని తదితర న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవలె తప్ప నిర్బంధాలకు పునుకుంటే కార్మికులు మరింత ఐక్యతతో పోరాడుతారని , అరెస్ట్ చేసిన సీఐటీయూ నాయకులను వెంటనే విడుదల చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనీధి నుంచి వైద్యానికి ఆర్థిక సహాయం



**జయభేరి, పరవాడ:**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును జన సేన పార్టీ మండల ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్ బాధితునికి శనివారం ఉదయం అందజేశారు. పరవాడ గ్రామానికి చెందిన సబ్బవరపు పైడం నాయుడు అనారోగ్యం బారిన పడడంతో అతని కుటుంబ సభ్యులు ఖర్చుతో కూడిన వైద్యం చేయించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందజేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును అభ్యర్థించారు. దీంతో బాధితుని దరఖాస్తు పరిశీలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 3,60,000 వేలు నగదును మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును పైడం నాయుడు దంపతులకు అందజేశారు. చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే పంచకర్లకు, బుగుడి రామ గోవిందరావు, పైలా రాము తదితరులకు ఈ సందర్భంగా పైడం నాయుడు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహచర పూర్వ విద్యార్థులు, స్థానిక ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# 7న చలో హైదరాబాద్

- వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ అందె భాస్కర్ మాదిగ

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 01 :**

కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 07 న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గంలోని మాదిగలంతా పార్టీలకు సంఘాలకు అతీతంగా తరలి రావాలని లక్ష డప్పుల పోగ్రాం రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ అందె భాస్కర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గ కేంద్రం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన వాల్ పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు మాసపాక కనకయ్య మాదిగ, దమ్మని మల్లయ్య మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రాతి కృష్ణ మాదిగ, సీనియర్ నేత కర్రోల్ల కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బాని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగిరి రమేష్ , నాయకులు బుడిగే మహేష్, బొంది స్వామి, సల్ల శ్రీనివాస్, రాజు,కిషన్,నవీన్, బాలు,శేఖర్,మల్లేష్,ప్రసాద్,రవి,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకలు

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పద్మశాలి సంఘం సభ్యుల విజ్ఞప్తి



**జయభేరి, ఫిబ్రవరి 1:**

శామీర్ పేటలోని పెద్ద చెరువు సమీపంలో గల శివభక్త మార్కండేయ ఆలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి గాను దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు 2025 క్యాలెండర్ ముఖ్య అతిథులు MLA నేనావత్ బాలునాయక్ అధ్యక్షులు NVT, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, ముత్యాల సర్వయ్య, PACS చైర్మన్ శ్రీశైలం యాదవ్, సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించినారు. అనంతరం MLA బాలు నాయక్ మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటానని, అవుట్డోర్ స్టేడియం అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తానని, ఇండోర్ స్టేడియం పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక సేవలు క్రీడాకారులకు కళాకారులకు అండగా అండగా ఉంటున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులని అభినందించినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, వైయస్ కరుణాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యూనిస్, తాళ్ల సురేష్, సన్నీ, ముత్యాల రవి, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, మెటిల్డ స్కూల్ కరస్పాండెంట్ రమేష్, ఎర్ర కృష్ణ, వంగూరు వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, సతీష్ గౌడ్, చందు నాయక్, సందీప్, కిన్నెర హరికృష్ణ, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, శేఖర్ ,గుంజ వాసు, అజయ్ చంద్ర, డాన్స్ మాస్టర్ జగన్, కరాట మాస్టర్ శ్రీను, రవి ,గిరి ,రాజ్ కుమార్, క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించిన శాసనసభాపతి

**జయభేరి, వికారాబాద్:**

వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11కేవి సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీఎస్పిడిసిఎల్ సంస్థ ఎస్ఈ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీవో వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్ మాటలకు కాంగ్రెస్ ప్రభుత్వం అయోమయంలో పడింది..

# సారు పట్టుకుంది కారు స్టీరింగ్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 1 :**



తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాక చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు,ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాధకుడు కేసీఆర్ గత పది సంవత్సర కాలంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు, రైతులు మహిళలు వృద్ధులు వికలాంగులు సంతోషంగా ఉన్నారన్నారు, అంతేకాకుండా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చిన్న పెద్ద వ్యాపారస్తులు సంతోషంగా ఉన్నారన్నారు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ముందు వరుసలో నింపి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నేడుతున్నారని అన్నారు,గంభీరంగా అన్ని గమనిస్తున్న కేసీఆర్ కొడితే మామూలుగా ఉండదు అనే మాటను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందన్నారు, ఈ స్టేట్మెంట్ వినగానే యావత్ తెలంగాణ ప్రజలకు ధైర్యం వచ్చిందన్నారు, ఈ స్టేట్మెంట్ వినగానే రేవంత్ రెడ్డి ఫ్రెస్టేషన్లో మతిభ్రమించి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దానిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని ప్రతాపరెడ్డి తెలిపారు.గతంలో కేసీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్న నువ్వు కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదన్నారు కెసిఆర్ పట్టుకుంది కట్టె కాదు కారు స్టీరింగ్ అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ భారతం పడుతామని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు గోదావరి నీళ్లు పారించి రైతుల కళ్ళలో సంతోషాన్ని నింపి రైతులను రైతుబంధు ద్వారా రైతు భీమా ద్వారా 24 గంటలు ఉచిత కరెంటు ద్వారా రైతు రుణమాఫీ ద్వారా రైతులకు సకాలంలో విత్తనాలను ఎరువులను సరఫరా చేయడం ద్వారా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని పెంచి రైతును రాజును చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు.అని ప్రస్తుతం అసమర్ధ రేవంత్ రెడ్డి విధానాల వలన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీస్తున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి మనిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గన్ శెట్టి రవీందర్ చందన, పంబలో అర్చన శివకుమార్, కో ఆప్షన్ ఉమర్, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు అహ్మద్, ప్రతాప్ రెడ్డి, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# పేదలకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్

- చెక్కులను పంపిణీ చేసిన ప్రతాప్ రెడ్డి
- 36 మంది లబ్ధిదారులకు అందజేత

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 01 :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల చెందిన దాదాపు 36 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న 36 మంది లబ్ధిదారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులు మంజుల ప్రవీణ్, నెమటోరి కనకలక్ష్మి, రేఖ, సులేమాన్, స్వరూప, ఉప్పరి మల్లేష్, చిలకమ్మా, స్వప్న, రాములు, షబానా బేగం, సుష్మ, చీర్ల ఆంజనేయులు, మహిపాల్, నాగరాజు, జయ, సంజీవులు, స్వామి, బాదావత్ రాములు, స్రవంతి, కృష్ణారెడ్డి, మల్లేశం గౌడ్, సంతోష్, నక్కలపల్లి ఆంజనేయులు, సత్యనారాయణ, సీఎం రిలీఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడంలో సైతం కోతలు విధిస్తుందన్నారు. లబ్ధిదారులకు తక్కువ మొత్తంలో మంజూరు చేయడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. బయట అప్పుచేసి ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ మీద ఆధారపడిన ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము వారి వడ్డీలకు కూడా సరిపోవడంలేదని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. పేద ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి పక్షపాతం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్న వారికి గరిష్ట మొత్తంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాజ్ మేరా, మండల అధ్యక్షుడు బెండ మధు, వేలూరు వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రవి, పంబాల శివ, కో ఆప్షన్ ఉమర్ నాయకులు అహ్మద్ బిక్షపతి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పార్ట్ టైం లెక్చరర్ ఆంగ్లం అభ్యర్థుల నుండి దరఖాస్తులకు అవకాశం

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా కళాశాల దేవరకొండ యందు పార్ట్ టైం లెక్చరర్ (ఆంగ్లం) గా పనిచేయుటకు గాను ఆసక్తిగల ఆంగ్లం అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆర్సి నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ ఈ బలరాం ప్రకటించి నారు. ఇట్టి దరఖాస్తులకు సంబంధిత సబ్జెక్ట్ అభ్యర్థుల పిజి (55%) మార్కులు మరియు సెట్ /నెట్ /PhD అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోగలరు. ఈనెల మూడవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు దరఖాస్తులను పైన తెలిపిన కళాశాల యందు సంప్రదించగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ కోరారు.పుర్తి సమాచారం కొరకు కళాశాల ప్రిన్సిపల్ ని సంప్రదించగలరు.

# విద్యార్థి దిశ చాలా కీలకం

- గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది
- తల్లిదండ్రులు కష్టాన్నిగుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని
- మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం
- గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 01 :**



జిల్లా పరిషత్ హై స్కూల్ బూర్గుపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, మరియు ఉపాధ్యాయులు, గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, పోలీస్ సిబ్బంది.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

- ముఖ్యమంత్రి, హోం మంత్రిగా పాఠశాలలో సందడి చేసిన విద్యార్థులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం సెల్ఫ్ గవర్నమెంట్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ వేషాధారణలో విధులు నిర్వహించి అందర్నీ ఆకర్షించుకున్నారు. ప్రధానమంత్రిగా భవనేష్ రెడ్డి, రాష్ట్రపతిగా షాఫియా నాజ్, ఉపరాష్ట్రపతిగా ఆలియా తబస్సుమ్, తెలంగాణ ముఖ్యమంత్రిగా బి యశ్వంత్, విద్యాశాఖ మంత్రిగా తనుష్కా రెడ్డి, జిల్లా కలెక్టర్గా సాయి సుష్మిత రెడ్డి, డీఈవోగా అంజని, ఎంఈఓ గా చౌహన, పాఠశాల చైర్మన్గా అభిజ్ఞ, సీఈఓ గా ఆధిష్వేత, డైరెక్టర్ గా యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపల్ గా సబీలుద్దీన్ అంగరక్షకులు కాన్వాయ్ తో పాఠశాలకు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఐర్లాండ్‌లో విషాదం..

- ఇద్దరు ఏపీ విద్యార్థులు మృతి,
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఐర్లాండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిని ఏలూరు జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి భార్గవ్ (24), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటి పాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (25)లుగా గుర్తించారు. క్రమంలో చిట్టూరి భార్గవ్, చెరుకూరి సురేష్‌లు మరో ఇద్దరితో కలిసి కారులో ట్రిప్‌కు వెళ్తుండగా రాతో అనే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భారీగా మంచు కురవడంతో కారు చెట్టును ఢీకొట్టడంతో పక్కనే ఉన్న లోయలో పడిపోయారు. ఈ ఘటనలో భార్గవ్, సురేష్‌లు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలించారు. భారీగా మంచు కురవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఐర్లాండ్ నుంచి భార్గవ్ భౌతికకాయాన్ని తెప్పించాలని కోరగా.. నెట్టెం రఘురాం వెంటనే స్పందించి మంత్రి నారా లోకేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు వెంటనే స్పందించి ఐర్లాండ్‌లో భారత రాయబారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఐర్లాండ్‌లో పూర్తి చేయాల్సిన లాంఛనాలు త్వరగా పూర్తిచేసి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇద్దరు విద్యార్థుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు.

jayabheridaily.com




## అనసూయ భరద్వాజ్ ఏం చెప్పిందంటే..?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన ఫ్రాంఛైజీ పుష్ప. సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన పుష్ప ది రైజ్, పుష్ప ది రూల్‌లో అనసూయ భరద్వాజ్ పోషించిన దాక్షాయణి పాత్రకు ఏ రేంజ్‌లో రెస్పాన్స్ వచ్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రేక్షకులు పుష్ప ది రైజ్ విడుదలైనప్పుడు నా పాత్రను మరింత ఎక్కువ సేపు ఉంటే చూడాలని ఉందన్నారు. కానీ ఇప్పుడు మాత్రం పుష్ప 2 కంటే పుష్ప 1లో నా పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఉందంటున్నారు. నా పాత్రకు పరిమిత సమయం పెట్టారని ప్రేక్షకులు నిరాశ చెందితే.. నేను సంతోషించే విషయం. అదొక ప్రశంసలా భావిస్తానంది అనసూయ. అంతేకాదు సినిమా అనేది దర్శకుడి కల. సుకుమార్ దాక్షాయణి పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు.. ఆ రోల్ రంగస్థలంలో రంగమత్త పాత్రలా ఉండదని క్లారిటీ ఇచ్చారు. మంగళం శ్రీనుకు సంబంధించి భార్య పాత్ర కీలకంగా ఉంటుంది. సుకుమార్ ఆ పాత్ర చేసేందుకు ఎవరో ఒక పాపులర్ యాక్టర్ కావాలనుకున్నారు. అయితే ఆ పాత్రలో గొప్పగా ఏమీ ఉండదని కూడా సుకుమార్ సార్ స్పష్టం చేశారంటూ చెప్పుకొచ్చింది.





## ఓటీటీలో హెబ్బా పటేల్

టాలీవుడ్‌లో భారీ తారాగణంతో గతేడాది నవంబర్‌లో విడుదలైన "ధూం ధాం' సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జోడీగా నటించిన చిత్రాన్ని దర్శకుడు సాయి కిషోర్ మచ్చా తెరకెక్కించారు. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ భారీ అంచనాలతో నిర్మించారు. థ్రిల్లర్, పేట్రియాటిక్, స్కామ్ సినిమా కథలకు కాస్త కామెడీ యాడ్ చేస్తే ఎలా ఉంటుందో ఇందులో 'ధూం ధాం'గా చూపించారు. గతంలో శ్రీను వైట్ల దగ్గర పనిచేసిన డైరెక్టర్ సాయి కిషోర్ ఈ చిత్రంతో ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేయడంతో కాస్త బెటర్‌గానే ఓపెనింగ్స్ వచ్చాయి. ఎలాంటి ప్రకటన లేకుండానే సడెన్‌గా అమెజాన్ ప్రైమ్‌లో ధూం ధాం చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ మూవీలో హెబ్బా పటేల్ కాస్త గ్లామర్ రోల్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది.

## మల్టీస్టారర్ కుదిరేనా?

ప్రస్తుతం మల్టీస్టారర్ ట్రెండ్ నడుస్తుంది. ఒకప్పుడు ఇద్దరు హీరోలు కలిసి నటించడం అంటే పెద్ద ప్రహసనం. ఇప్పుడైతే పరిస్థితులు అలాలేవు. స్టార్లు కలిసి స్క్రీన్‌షేర్ చేసుకునేందుకు ఓ రేంజ్‌లో ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ విషయంలో వెంకటేష్ అందరికంటే కాస్త ముందున్నారనే చెప్పాలి. ఆయన ఇప్పటికే మహేష్‌తో 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు', పవన్‌కల్యాణ్‌తో 'గోపాలా గోపాలా', రామ్‌తో 'మసాలా' సినిమాలు చేసేశారు. ఇక ఎన్టీఆర్, రామ్‌చరణ్ 'ఆర్‌ఆర్‌ఆర్' గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం హృతిక్‌రోషన్‌తో మల్టీస్టారర్ 'వార్ 2' చేస్తూ తారక్ బిజీగా ఉన్నారు. రీసెంట్‌గా 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంలో బాలకృష్ణ కూడా చిరంజీవితో నటించేందుకు సై అనేశారు. ఇక దమ్మున్న కథలు తయారవ్వడమే తరువాయి. అలాంటి ఓ దమ్మున్న కథనే దర్శకుడు చందూ మొండేటి సిద్ధం చేసుకున్నారట. అదొక కాప్‌స్టోరీ. నాగార్జున, వెంకటేష్‌ల కోసం ఆయన ఈ కథను రాసుకున్నారట. వారితో ఆ కథను తెరకెక్కించడం జీవితాశయంగా చందూ భావిస్తున్నట్టు సమాచారం. మరి చందూ మొండేటి లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో.. తెరపై నాగ్, వెంకీలను ఒకేసారి చూసే భాగ్యం ఆడియన్స్‌కి ఎప్పుడు కలుగుతుందో చూడాలి.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com